






# కే(డీ)టుగాళ్ల అవినీతి వేట





## డి సాల్టేషన్ మాటున భారీ కరప్షన్

- భద్రాద్రి జిల్లాలో అవినీతి ముఠా అరాచకం
- ఢీశాల్టేషన్ పేరు చెప్పి అనుమతులు,డంపింగ్
- సొసైటీల పేరుతో ఇసుక విక్రయాలు
- కోట్లు కొల్లగొట్టేందుకు ఇసుక దొంగల ఆరాటం
- కొల్లగొట్టుతున్న సొమ్ములో టిఎస్ఎండిసికి వాటాలు
- పిఓ అండదండలతోనే బరితెగింపు చర్యలు
- అందుకే ఇసుక అక్రమాలపై ఆయన నోరు మెదపరు
- అధికార పార్టీకి చెందిన ఇద్దరు మంత్రులుకు ఇద్దరు ఎంపి లకు ఓ ఎమ్మెల్యేకు తాయి లాలు
- భద్రాద్రి కలెక్టర్ ఇలా కాలో మాఫియా రాజ్యం
- మణుగూరు కేంద్రంగా ఇసుక బకాసురుల సమాంతర పాలన



**డిడి 9 వార్త మణుగూరు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు ప్రాంతంలో ఇసుక మాఫియా సాగిస్తున్న అరాచకాలు అంతులేకుండా పోతున్నా యి. జిల్లాలోని అవినీతిపరులైన కొంతమం ది అధికారుల అండదండలతో ఇసుక అక్రమార్కులు చేస్తున్న అనైతికమైన దందా జిల్లా పాలనాధికారి పనితీరును ప్రశ్నిస్తోంది. జిల్లాలోని మణుగూరు కేంద్రంగా గుతున్న ఇసుక దందా వెనక అధికార పార్టీకి చెందిన ప్రముఖులు పూర్తిస్థాయిలో సహకరిస్తూ ఉండడంతో ఇసుక దొంగలకు వరం లా మారింది. మణుగూరు ప్రాంతంలో డిసిల్టేషన్ పేరుతో కోట్లాది రూపాయలను కొల్లగొట్టేందుకు ఇసుక దొంగలు రచించిన ప్రణాళికకు అవినీతి అధికారులు తోడవడంతో ఇసుక కేటుగాళ్లు ఆడిందే ఆటగా పాడిందే పాటగా చలామణి అవుతుం ది. మణుగూరు మండలంలోని విజయనగరం,తిర్లాపురం-1, తిర్లాపురం-2 లలో సాగుతున్న ఇసుక దందా జిల్లాలో మాఫియా ప్రదర్శిస్తున్న పెత్తనానికి నిదర్శనంగా నిలుస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మణుగూరు మండలంలో డిసా ల్టేషన్ పేరుతో చేపడుతున్న ఇసుక తవ్వకాల వ్యవహారం భారీ కుంభకోణానికి తెరలేపింది. కోట్లాది రూపాయలను కొల్లగొట్టేందుకుగాను జిల్లాకు చెందిన మాఫియా అవినీతి అధికారులు ఓ ముఠాగా ఏర్పడి డిసాల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుక అక్రమాలకు శ్రీకారం చుట్టారు. జిల్లా లోని అశ్వాపురం ప్రాంతానికి సీతమ్మ సాగర్ ప్రాజెక్టు ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించాలనే కారణాన్ని చూపిస్తూ ఆ ప్రాజెక్టు పరిధిలో డిసాల్టేషన్ అనుమతులు తప్పుడు నివేదిక ఆధారంగా దొడ్డిదారిలో తెచ్చుకున్నారు. అందులో భాగంగానే మణుగూ రు మండలంలోని విజయనగరం,తి ర్లాపురం 1, తిర్లాపు రం 2 తదితర ప్రాంతాలలో ఇసుక తవ్వకాలు చేపట్టేందుకు డిశాల్టేషన్ పేరుతో అనుమతులు తెచ్చుకున్న అవినీతి ముఠా ఆ ఇసుక విక్రయాలకు సంబంధించి చేస్తున్న దొడ్డిదారి ప్రయత్నాలు ప్రభుత్వానికి రావాల్సిన కోట్లాది రూపాయల ఆదాయాన్ని కొల్లగొడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో ఆదివాసీ సొసైటీలు ఉన్నప్పటికీ డిసాల్టేషన్ పేరుతో తీసుకొచ్చిన అనుమతులు వెనక ఇసుక దొంగలు భారీ స్కెచ్ నే వేశారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు ను కేంద్రంగా చేసుకొని ఆయా ప్రాంతాల్లో డిసాల్టేషన్ పేరుతో ఇసుక తరలింపుకు అనుమతులు పొందడం ద్వారా ఇసుక దొంగలకు అనేక సానుకూలమైన అవకాశాలు ఉంటాయి . ఈ అనుమతులు వల్లనే రుగా భారీ యం త్రాలు వాహనాల ద్వారా ఇసుకను డంపు చేసే అవకాశాలు ఉంటాయి. లాభదాయకంగా ఉన్న ఈ ప్రక్రియను వినియోగించుకుంటున్న ఇసుక దొంగలు ఆ ఇసుకను తరలించేందుకు భారీగా లబ్ధి పొందేం దుకు మరిన్ని దొడ్డిదారి ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు. డిసాల్టేషన్ అనుమతుల పేరుతో తవ్వుతున్న ఇసుకను ఆదివాసీ సొసైటీల పేరుతో ఉన్న డంపింగ్ యార్డ్ లో నిల్వ పెట్టి సొసైటీల ద్వారా ఆన్లైన్లో పెట్టి ఇసుక విక్రయాలు చేస్తూ కోట్లను కొల్లగొట్టే ప్రయత్నా లు చేస్తున్నారు. డి షిల్టింగ్ పేరుతో ఇసుకను తరలిస్తే ఇసుక మాఫియాకు 116 రూపాయలు మాత్రమే లబ్ధి చేకూరే అవకాశం ఉంది అదే ఇసుకను సొసైటీల పేరుతో విక్రయిస్తే 180 రూపాయలు చొప్పున పొందే అవకాశం అందుకే డిసాల్టింగ్ పేరుతో చేయాల్సిన విక్రయాలను తుంగలో తొక్కి సొసైటీలను తమ అడ్డగోలు దందాలకు వినియోగించుకుంటున్నారు

### టిఎస్ఎండిసి పిఓ సహకారంతోనే

డీసాల్టేషన్ అనుమతుల పేరుతో మణుగూరు మండలంలో ఇసుక కేడీలు సాగిస్తున్న అనైతిక దందా వెనక సాక్షాత్తు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన టిఎస్ఎండిసి పిఓ హస్తముందనే ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. కోట్లాది రూపాయలు ప్రభుత్వాదాయానికి శఠగోపం పెట్టేలా సాగుతున్న ఈ భారీ కుంభకోణంలో ఇసుక దొంగలకు సహకరించడం ద్వారా అవినీతి అధికారులు ముడుపుల రూపంలో లక్షలు గుంజుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ కారణంగానే ఈ అవినీతి తంతుపై టిఎస్ఎండిసి లోని అవినీతి ముఠా మౌనవ్రతాన్ని పాటిస్తూ తెలిసినా తెలియనట్లుగానే వ్యవహరిస్తూ నైతిక విలువలను తాకట్టు పెట్టేసింది. సాక్షాత్తు పిఓనే అవినీతికి సహకరించడం జిల్లాలో నెలకొని ఉన్న దౌర్భాగ్యపు పరిస్థితులకు నిదర్శనంగా నిలుస్తుంది

### కలెక్టర్ కు చెడ్డ పేరు తెస్తున్న మాఫియా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇసుక దొంగల అనైతిక దందా పాలనాధికారి పనితీరును ప్రశ్నించేలా ఉంది. జిల్లాలో డిశాల్టేషన్ పేరుతో కోట్లు కొల్ల కొట్టే దిశగా ఇసుక మాఫియా చేస్తున్న ప్రయత్నాలు కలెక్టర్కు సైతం చెడ్డ పేరును తెస్తున్నాయి అనేది జగమెరిగిన సత్యం. జిల్లాలో ఇసుక దొంగలే సమాంతర పాలన సాగిస్తున్న క్రమంలో పాలనాధికారి పనితీరు పట్ల ప్రజల్లో చులకన భావం ఏర్పడుతుంది ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జిల్లాలోని మణుగూరు మండలంలో ఇసుక అక్రమాలపై డిసాల్టేషన్ వివాదాలపై నిజాయితీగా విచారణ చేస్తే అనేక నిజాలు వెలుగు చూస్తాయి

